జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యూడబ్ల్యూ.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

ఆదివారం | 27-4-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 322 పేజీలు: 4 వెల: రూ.7




# మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపుతా

**-మత్స్యకారుల దశ..దిశ మలిచేది మేమే**
**-బుడగట్లపాలెం సభలో సీఎం చంద్రబాబు**
**-మత్స్యకారుల సేవలో పథకం ప్రారంభం**
**-రూ.258 కోట్లు విడుదల**
**-1.29 లక్షల కుటుంబాలకు లబ్ధి**

శ్రీకాకుళం, ఏప్రిల్ 26(వార్త):

"వెనుకబడిన వర్గాలే ఎన్డీఏ ప్రభుత్వానికి వెన్నెముక.. మత్స్యకారుల జీవితాల్లో వెలుగు నింపేందుకు మేము అహర్నిశలు కృషి చేస్తున్నాం" అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. ఎచ్చెర్ల మండలం బుడగట్లపాలెంలో శనివారం జరిగిన "మత్స్యకారుల సేవ" ప్రారంభ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మత్స్యకార కుటుంబాల కోసం రూ.258 కోట్లు విడుదల చేశారు. ఒక్కో కుటుంబానికి రూ.20 వేల చొప్పున. అందించామని వెల్లడించారు.

### గత ప్రభుత్వ అప్పులు రూ.10 లక్షల కోట్లు

"గత ప్రభుత్వ పాలన ఐదేళ్లలో అభివృద్ధి ఆగిపోయింది. పెట్టుబడులు లేక రాష్ట్రం తీవ్రంగా నష్టపోయింది. గత ప్రభుత్వం రూ.10 లక్షల కోట్ల అప్పు చేసింది. మేము అయితే ఐదేళ్లలో రూ.7 లక్షల కోట్ల సంపద సృష్టించగలిగే వాళ్లం" అని చెప్పారు. ప్రజల ఆదాయ మార్గాలను పెంచేందుకు, సంపద సృష్టించేందుకు సమగ్ర ప్రణాళికతో ముందుకెళ్తున్నామని అన్నారు. భవిష్యత్తులో శ్రీకాకుళం జిల్లాకు వలసలు వచ్చి పని చేసుకునే పరిస్థితులు కల్పిస్తామని అన్నారు.

### బుడగట్లపాలెం హార్బర్ ఏడాదిలో పూర్తి..

రాష్ట్రంలో "585 మత్స్యకార గ్రామాలున్నా తాను బుడగట్ల పాలెం వచ్చానని, ఈ గ్రామ దశ దిశను మార్చేలా అభివృద్ధి జరిగేలా చూస్తాం" అని సీఎం హామీ ఇచ్చారు. రాష్ట్రంలో రూ.1990 కోట్లతో 9 మత్స్య హార్బర్లు నిర్మిస్తున్నట్టు ప్రకటించారు. "బుడగట్లపాలెం హార్బర్ ఏడాదిలో పూర్తి చేస్తాం. సముద్ర సంపదను సమర్థంగా వినియోగించుకుంటే ఆదాయం రెట్టింపు అవుతుంది" అని వివరించారు.

### బంగారు కుటుంబాలకు దారితీసే నిర్ణయాలు

జిల్లాలో తలసరి ఆదాయం తక్కువగా ఉన్న మండలాలపై ప్రత్యేక దృష్టి పెట్టి అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. బుడగట్లపాలెంలో ఇల్లు లేని 18 కుటుంబాలకు స్థలాలు, ఇళ్లు మంజూరు చేయాలని కలెక్టర్‌ను ఆదేశించారు. 35 గ్యాస్ కనెక్షన్లు, ఇంటర్నెట్ సదుపాయాలు అందించాలని, 2430 మీటర్ల సీసీ రోడ్ల నిర్మాణం, కాలువల అభివృద్ధి ఏడాదిలో పూర్తిచేయాలని సూచించారు. ఎచ్చెర్ల నియోజకవర్గంలో తోటపల్లి, నారాయణపురం, మడ్డువలస ప్రాజెక్టుల నీటి సమస్యలు నివారించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని చెప్పారు.

"195 బంగారు కుటుంబాల అభివృద్ధికి మార్గదర్శులను గుర్తించాము. ముగ్గురు పిల్లలు ఉన్న తల్లులకు కూడా తల్లికి వందనం కార్యక్రమం జూన్‌లో ప్రారంభిస్తాం. మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ నియామకాలను వేగవంతం చేస్తాం" అన్నారు.

### భోగాపురం ఎయిర్‌పోర్ట్ వేగవంతం

"భోగాపురం ఎయిర్‌పోర్ట్ నిర్మాణాన్ని వేగంగా పూర్తి చేయడం మళ్లీ మాకు బాధ్యతగా వచ్చింది. ఇది శ్రీకాకుళం, ఉత్తరాంధ్ర అభివృద్ధికి కీలకం" అని సీఎం అన్నారు. సముద్రంలో కేస్‌ల ద్వారా చేపల పెంపకం, సీవీడ్ ప్రాజెక్టుల ద్వారా ఆదాయం పెంచే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని సీఎం వివరించారు. మూలపేట పోర్టు ప్రాజెక్టులను తామే పూర్తి చేస్తాం. సముద్ర సంపదను సమర్థవంతంగా వినియోగించుకుంటే వలసలు తగ్గి, ఇతర ప్రాంతాల నుంచి మన జిల్లాకు వలసలు వస్తాయి" అని చెప్పారు.

### అభివృద్ధి పథంలో జిల్లా: రామ్మోహన్‌నాయుడు

కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు మాట్లాడుతూ, "70 ఏళ్ల వయసులో కూడా చంద్రబాబు రాష్ట్ర అభివృద్ధి కోసం అలుపెరగకుండా శ్రమిస్తున్నారు. శ్రీకాకుళం జిల్లాను స్వర్ణాంధ్ర రూపంలో తీర్చిదిద్దేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారు" అన్నారు. జిల్లాలో కోస్టల్ కారిడార్, టూరిజం కారిడార్, విమానాశ్రయం వంటి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులు సీఎం దృష్టిలో ఉన్నాయని చెప్పారు.

### చంద్రబాబు నేతృత్వంతోనే అభివృద్ధి: అచ్చెన్నాయుడు

వ్యవసాయ, మత్స్య శాఖ మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, "గత ఐదేళ్లలో మత్స్యకారులకు రూ.10 వేల మినహా ఏదీ అందలేదు. మత్స్యకార గ్రామాల అభివృద్ధికి నాడు చంద్రబాబు తీసుకున్న చర్యలే కారణం" అన్నారు. భావనపాడు పోర్టు నిర్మాణం కూడా టీడీపీ హయాంలోనే ప్రారంభమైందన్నారు.

విజయనగరం పార్లమెంటు సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు, రాష్ట్ర మంత్రులు కొల్లు రవీంద్ర, కొండపల్లి శ్రీనివాస్, ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడికుదిటి ఈశ్వరరావు మాట్లాడుతూ "మత్స్యకారులు కడుపు నిండా అన్నం తినగలిగేది చంద్రబాబు హయాంలోనే" అన్నారు. మత్స్యకార కుటుంబాల మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించడానికి కృషి చేస్తున్నారు.

కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ " బుడగట్లపాలెం గ్రామానికి చెందిన 1500 మంది మత్స్యకారులు హార్బర్ ద్వారా నేరుగా లబ్ధి పొందనున్నారు" అని అన్నారు.

కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ప్రభుత్వ విప్ బెందాళం అశోక్, శాసనసభ్యులు కూన రవికుమార్, గొండు శంకర్, మామిడి గోవిందరావు, కొండ్రు మురళీమోహన్, గౌతు శిరీష, లోకం మాధవి, అదితి గజపతిరాజు, మాజీ కేంద్ర మంత్రి అశోక్‌గజపతిరాజు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు సిరిపురం తేజేశ్వరరావు, భారీ సంఖ్యలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పెద్ద ఎత్తున ప్రజలు, మత్స్యకారులు పాల్గొన్నారు.









## మత్స్యకారులతో చంద్రబాబు మాటా..మంతీ..!

**ఎచ్చెర్ల, ఏప్రిల్ 26(వార్త):** బుడగట్లపాలెంలో మత్స్యకారుల సేవలో పథకం ప్రారంభోత్సవంలో భాగంగా గ్రామంలోని పలు మత్స్యకార కుటుంబాలతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు భేటీ అయ్యారు. మొదట సముద్రతీరంలో మత్స్యకార కుటుంబం అయిన మద్దు పోలేష్, రామలక్ష్మితో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం కారి రాంబాబు, ఉప్పాడ సీతోగ్య, చింతపల్లి ఎర్రయ్యతో ముచ్చటించారు. అనంతరం ఎండుచేపలను పరిశీలించి మద్దు లక్ష్మమ్మ, కారి సీతమ్మ, వారధి పైడమ్మతో మాట్లాడి చేపలు ఎండబెట్టే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. రోజువారీ ఆదాయం గురించి తెలుసుకున్నారు. కమ్యూనిటీ హాల్‌కు చేరుకున్న సీఎం...చేపల బోట్లు మరమ్మతులు చేసే కార్మికులు మైలపల్లి పోతురాజు, కారి రాంబాబుతో కాసేపు సంభాషించారు. చేపలు నిల్వ చేసుకునే ఐస్ బాక్సులు, చేపలు పట్టే వలలను పరిశీలించారు.



# ఇబ్బందులు తెలుసుకుందామనే వచ్చా

**-ఫిషింగ్ హార్బర్ పూర్తి చేస్తా**
**-ఐస్ ఫ్యాక్టరీ ఏర్పాటు, ఇతర సదుపాయాల కల్పన**
**-బుడగట్లపాలెం మత్స్యకారులతో ముఖాముఖిలో సీఎం చంద్రబాబు**



(ఎచ్చెర్ల)

ముఖ్యమంత్రి చంద్రబాబు ఎచ్చెర్ల నియోజకవర్గం, బుడగట్లపాలెంలో మత్స్యకారులతో ముఖాముఖి అయ్యారు. మొదట పోలేష్, రామలక్ష్మి దంపతులతో మాట్లాడారు. పోలేష్ మాట్లాడుతూ.... గ్రామంలో 600 కుటుంబాలు వేటపై ఆధారపడి జీవిస్తున్నాయని, సముద్రంలో అలల ఉధృతి సమయంలో బోట్లు తిరగబడి ప్రమాదాలకు గురవుతున్నామని సీఎంకు వివరించారు. ఫిషింగ్ హార్బర్ ఏర్పాటు చేస్తే వేటకు సులభతరం అవ్వడంతో పాటు ప్రమాదాలు కూడా తగ్గుతాయని సీఎంకు వివరించారు. గత ప్రభుత్వంలో వలలు, మోటార్లు వంటివేమీ మత్స్యాకారులకు అందించలేదని సీఎం దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.... మీ సమస్యలు నేరుగా వినేందుకు బుడగట్లపాలెం వచ్చానని, ఏం చేస్తే మీ జీవితాలు బాగుపడతాయో అడిగి తెలుసుకోవడానికే వచ్చానన్నారు. మత్స్యకారుల సేవలో పథకంలో భాగంగా రూ.20 వేలు ఆర్థిక సాయంగా వేట నిషేధ సమయంలో ఇస్తున్నామని, మీ పిల్లల్ని చదివించుకోవడానికి ఇబ్బంది లేకుండా వచ్చే నెలలోనే తల్లికి వందనం కింద రూ.15 వేల చొప్పున ప్రతి చదువుకునే బిడ్డకు ఇస్తామన్నారు. త్వరలోనే ఫిషింగ్ హార్బర్ పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

అనంతరం మరో మత్స్యకార బృందం వద్దకు వెళ్లిన సీఎం చంద్రబాబు... కారి రాంబాబు, సీతోగ్య, ఎర్రయ్యతో మాట్లాడారు. అర్ధరాత్రి పూట వేటకు వెళ్తామని, తిరిగి సురక్షితంగా వస్తామో, రామో కూడా తెలియని పరిస్థితి అని మత్స్యకారులు వివరించారు. పట్టుకున్న చేపలు తీసుకొచ్చుకునేందుకు అవసరమైన సామగ్రి, బాక్సులు కూడా లేవని, చిన్న పడవ కావడంతో ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. ఫిషింగ్ హార్బర్ పూర్తి చేస్తే తమతో పాటు చుట్టు పక్కల గ్రామాల వారు కూడా ఉపాధి పొందుతారని మత్స్యకారులు వివరించారు. బోట్లు అద్దెకు తీసుకున్న వారికే చేపలు విక్రయించడం వల్ల పడ్డ కష్టానికి ఫలితం దక్కడం లేదని అన్నారు. ఫిషింగ్ హార్బర్ ఏర్పాటు చేస్తే మార్కెట్ ఏర్పాటవుతుందన్నారు. అనంతరం సీఎం మాట్లాడుతూ... ఫిషింగ్ హార్బర్ పూర్తి చేసి, ఐస్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేసి ఇతర అవకాశాలు కల్పిస్తే ఎంతమేర ఆదాయం పెరుగుతందని ప్రశ్నించగా... ఇప్పుడు వచ్చేదానికంటే అదనంగా 50 శాతం వస్తుందని మత్స్యకారులు బదులిచ్చారు. మత్స్యకారులు ఎప్పుడూ టీడీపీకి అండగా ఉన్నారని, అందుకే మీకోసం ప్రత్యేకంగా పథకాలు ప్రవేశపెడుతున్నామన్నారు. ఒక ముఖ్యమంత్రి తమ గ్రామానికి రావడం అదృష్టంగా భావిస్తున్నామని మత్స్యాకారులు సీఎంతో అన్నారు.

### ఆప్యాయంగా పలకరింపు

అనంతరం ఎండుచేపల వ్యాపారులు లక్ష్మమ్మ, సీతమ్మ, పైడమ్మ వద్దకు సీఎం చంద్రబాబు వెళ్లారు. ఏమ్మా బాగున్నారా అంటూ ఆప్యాయంగా పలకరించారు. చేపలు ఎండబెట్టే విధానం, రోజువారీ ఆదాయం గురించి అడిగి తెలుసుకున్నారు. తర్వాత కమ్యూనిటీ హాల్‌కు చేరుకున్న సీఎం... చేపల బోట్లు మరమ్మతులు చేసే కార్మికులు మైలపల్లి పోతురాజు, కారి రాంబాబుతో కాసేపు సంభాషించారు. చేపలు నిల్వ చేసుకునే ఐస్ బాక్సులు, చేపలు పట్టే వలలను పరిశీలించి సమస్యలను తెలుసుకున్నారు.

## ప్రభుత్వ పాలసీలతో పైకొచ్చిన వారు..

# పేదలకు చేయూతనివ్వాలి

**-సీఎం చంద్రబాబునాయుడు**



**ఎచ్చెర్ల, ఏప్రిల్ 26(వార్త):** ప్రభుత్వ పాలసీలతో ఆర్థికంగా పైకొచ్చిన వారు సమాజంలోని పేదలకు చేయూతనిచ్చి అన్ని విధాలా వారిని అభివృద్ధి చేసేలా చొరవ తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. బుడగట్లపాలెంలో ప్రజావేదిక సభలో జీరో పావర్టీ-పీ4 కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. 'రాష్ట్రంలో పేదరికాన్ని సమూలంగా నిర్మూలించాలి. పేదలకు ప్రభుత్వ పథకాలు అందివ్వడమే కాకుండా మార్గదర్శుల ద్వారా సాయం అందించి అన్ని విధాలా పైకి తీసుకొచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. మార్గదర్శులు దత్తత తీసుకున్న కుటుంబాలకు ఏం చేస్తున్నాయో కూడా సమీక్ష చేస్తాం. 2029 నాటికి రాష్ట్రంలో పేదరికం లేకుండా చేయాలన్నది నా లక్ష్యం. అన్ని విధాలా ఆర్థికంగా పైకొచ్చిన వారు పేద కుటుంబాలను ఆదు కుంటే సమాజంలో అసమా నతలు ఉండవు.' అని సీఎం చంద్రబాబు అన్నారు. అనంతరం మార్గదర్శులకు సీఎం.. శాలువాలు కప్పి సన్మానం చేశారు.

**బంగారు కుటుంబానికి ఎంపికైన వారు మాట్లాడుతూ....**

**అలుపు లచ్చమ్మ :** నా భర్త ఉపాధి కోసం గుజరాత్ వెళ్లారు. నేను ఇంటి వద్దే ఉంటూ పిల్లల్ని చూసుకుంటాను. మాది పేద కుటుంబం.

**సూరాడ అప్పన్న :** మా అమ్మనాన్న లేరు. మా అక్కకు 15 ఏళ్ల క్రితం పెళ్లైంది. కానీ రెండేళ్లకే మానసిక సమస్యను ఎదుర్కోవడం వల్ల ఆమెను భర్త వదిలేశారు. ప్రస్తుతం ఆమె, పిల్లలు మా వద్దే ఉంటున్నారు. నా భార్య బీఎస్సీ కంప్యూటర్ చేసింది. నేను, నా తమ్ముడు వేటకు వెళ్లి మా కుటుంబాన్ని పోషించుకుంటున్నాం. 8 మందిమి కలిసి ఒకింట్లో ఉంటున్నాం. మా అక్కకు పెన్షన్ ఇప్పించండి.

**సీఎం :** మీ సోదరికి వెంటనే పింఛన్ అందిస్తాం. ఇల్లు నిర్మిస్తాం.

**మార్గదర్శులు మాట్లాడుతూ....**

**గురిపూడి శ్రీరామ మూర్తి :** నేను ఉపాధ్యాయుడిగా పని చేసి రిటైర్డ్ అయ్యాను. ఈ ప్రాంతంలో డిగ్రీ, పీజీ, డిప్లమో, అగ్రికల్చర్, వెటర్నరీ కోర్సులతో కాలేజీ పెట్టాం. రాష్ట్ర ప్రగతిలో ప్రజల భాగస్వామ్యం పెరిగితే మరింత అభివృద్ధి చెందుతుందని సీఎం చంద్రబాబు ఆలోచన. నేను 25 కుటుంబాలను దత్తత తీసుకుంటాను. అప్పన్న ఇంట్లో కంప్యూటర్ ఏర్పాటు చేసి ఆయన భార్యకు నైపుణ్యం పెంచి మా వ్యవసాయ కళాశాలలో కంప్యూటర్ ఆపరేటర్‌గా, ప్రోగ్రామర్‌గా అవకాశం కల్పిస్తాం. వారి పిల్లలను మా కాలేజీలో ఉచితంగా చదివిస్తాం.

**పీవీఎస్ రామ్మోహన్ :** నేను కూడా సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చాను. 1995-2004 మధ్య సీఎం చంద్రబాబు ఐటీ స్కిల్ డెవలెప్మెంట్ కార్యక్రమం చేపట్టారు. మేము అబ్రాడ్‌లో కంపెనీ పెట్టాం. 2018లో పైడి భీమవరంలో హెల్త్ కేర్ ఇండస్ట్రీ పెట్టాం. కోవిడ్ సమయంలో మా పరిశ్రమ ద్వారా ఆక్సిజన్ అందించాం. చంద్రబాబుకు మేం రుణపడి ఉన్నాం. మా పరిశ్రమ తరపున లచ్చమ్మ కుటుంబానికి సాయం అందించడంతో పాటు 20 కుటుంబాలను దత్తత తీసుకుంటాం. మత్స్యాకారులకు టూల్ కిట్స్, బోట్స్, వారి పిల్లలకు చదవును అందించడంతో పాటు స్కాలర్ షిప్స్ అందిస్తాం.

## మత్స్యకారులకు అండగా కూటమి ప్రభుత్వం

**ఎచ్చెర్ల, ఏప్రిల్ 26(వార్త):** శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల నియోజకవర్గం బోడగట్లపాలెంలో మత్స్యకారుల సేవలో కార్యక్రమంలో ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారితో కలిసి మంత్రి కొల్లు రవీంద్ర గారు పాల్గొన్నారు.

- ఎన్ని కష్టాలున్నా.. మత్స్యకారులకు ఇచ్చిన హామీ మేరకు వేట నిషేధ సమయంలో భృతి అందజేస్తున్నందుకు హృదయపూర్వక ధన్యవాదాలు.
- మత్స్యకార కుటుంబాలు మొదటి నుండి టీడీపీతోనే ఉన్నాయి.
- మత్స్యకారుల గురించి నిత్యం ఆలోచించే ప్రభుత్వం కూటమి ప్రభుత్వం. నాయకుడు మన చంద్రబాబు నాయుడు గారు మాత్రమే.
- మత్స్యకారులకు అండగా నిలవడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేసింది.
- వేట నిషేధ సమయంలో అందించే భృతి రూ.4000తో ప్రారంభించి నేడు ఏకంగా రూ.20 వేలకు పెంచిన ఘనత కూటమి ప్రభుత్వానిదే.
- సుమారు 1.30 లక్షల మందికి వేట నిషేధ భృతి అందించిన ఘనత మనదే.
- ఒకప్పుడు 50 సంవత్సరాలకే పెన్షన్ అందించాం.
- వలలు, పడవలు సహా అనేక రకాలైన పనిముట్లను మత్స్యకారులకు సబ్సిడీతో అందించాం.
- జీవో 217 రద్దు చేసి మత్స్యకారుల జీవనాన్ని కాపాడిన ఘనత మన ప్రభుత్వానిదే.
- జగన్ రెడ్డి ఐదేళ్లు మత్స్యకారులను మోసం చేశాడు.
- పథకాలన్నీ నిలిపివేసి, కేంద్ర ప్రభుత్వ నిధుల్ని కూడా దూరం చేసి దగా చేశారు.
- ఫిష్ ఆంధ్ర పేరుతో మత్స్యకారుల నిధుల్ని దోపిడీ చేశాడు.



- మత్స్యకారులకు గృహ నిర్మాణం కోసం అదనపు సాయం అందించిన ఘనత మనదే.
- మత్స్యకారులకు మెరుగైన ఉపాధి కల్పించడమే లక్ష్యంగా కేంద్ర పథకాలు అన్నీ పునరుద్ధరిస్తున్నాం
- మత్స్యకారులకు అండగా నిలిచినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు గారికి మా మత్స్యకార కుటుంబాలు తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నానని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు.









## ముఖ్యమంత్రికి ఘన స్వాగతం

**శ్రీకాకుళం, ఏప్రిల్ 26(వార్త):** ఎచ్చెర్ల మండలం బుడగట్ల పాలెం గ్రామంలో మత్స్యకారుల సేవా కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు కూటమి నేతలు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, ఇన్‌చార్జ్ మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు, ఎక్సైజ్ శాఖ మాత్యులు కొల్లు రవీంద్ర, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, శ్రీకాకుళం రెవెన్యూ డివిజన్ అధికారి సాయి ప్రత్యూష, పాతపట్నం శాసనసభ్యులు మామిడి గోవిందరావు, ఎచ్చెర్ల శాసనసభ్యులు నడికుడి ఈశ్వరరావు, రాజాం శాసనసభ్యులు కొండ్రు మురళీమోహన్, విజయనగరం శాసనసభ్యులు అదితి గజపతిరాజు, మాజీ కేంద్ర మంత్రి అశోక్ గజపతి రాజు, విజయనగరం పార్లమెంటు సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు, శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్, ఆముదాలవలస శాసనసభ్యులు కూన రవి కుమార్, పలాస శాసనసభ్యులు గౌతు శిరీష, ఇచ్ఛాపురం శాసనసభ్యులు బెందాలం అశోక్, నెల్లిమర్ల శాసనసభ్యులు లోకం మధవి, మాజీ స్పీకర్ కావలి ప్రతిభా భారతి, మాజీ పాతపట్నం శాసనసభ్యులు కలమట వెంకట రమణ, బీజేపీ జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.







జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## శ్రీకాకుళంలో నేడు మెగా జాబ్ మేళా

**శ్రీకాకుళం, ఏప్రిల్ 26(వార్త):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు పర్యవేక్షణలో శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గొండు శంకం అధ్యక్షతన శ్రీకాకుళంలోని ప్రభుత్వ కళాశాల ప్రాంగణంలో ఆదివారం సుమారు 20 కంపెనీలతో మెగా జాబ్ మేళాను నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా గొండు శంకం మాట్లాడుతూ ఈ జాబ్ మేళా కి టెన్త్, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, బి.ఫార్మసీ చదివి, 18-30 ఏళ్ల మధ్య ఉన్న నిరుద్యోగ యువత అర్హులని తెలిపారు. ఈ మెగా జాబ్‌మేళాకు సుమారు 20 కంపెనీ ప్రతినిధులు హాజరై, 1022 పోస్టులకు గాను అర్హత కలిగిన అభ్యర్థులను ఎంపిక చేస్తారన్నారు. ఆసక్తి కలిగిన నిరుద్యోగ యువత తమ వివరాలను naipunyam.ap.gov.in వెబ్‌సైట్ నందు తప్పనిసరిగా నమోదు చేసి, రిఫరెన్స్ నెంబర్‌తో పాటుగా రెజ్యూమ్ ఆధార్ కార్డు, విద్యార్హత సర్టిఫికెట్ల ఒరిజినల్స్, జెరాక్స్, ఒక పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోతో ఉదయం 9 గంటలకు జాబ్‌మేళాకు హాజరు కావాలని కోరారు. మరిన్ని వివరాలకు 9550967353, 9704960160, 7095731303 నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.

## ఘనంగా అభయాంజనేయ ఆలయ వార్షికోత్సవం



**పలాస, ఏప్రిల్ 26(వార్త):** పలాస ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద వెలసిన అభయాంజనేయ స్వామి ఆలయ ప్రథమవార్షికోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈమేరకు ఉదయం సుప్రభాత సేవతో స్వామి వారికి మేలుకొపులు పాడారు. అనంతరం ధ్వజారోహణం, అభిషేకం, హెూమం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు అంబటి ఆనంద్ ఆధ్వర్యంలో భక్తులకు విశాల వసతులు ఏర్పాటు చేశారు. హెూమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు అన్న దానం జరిపారు. కార్యక్రమంలో పూజా కమిటీ నిర్వాహకులు అంబటి ఆనందరావు, ధర్మాపు విజయ్, గజ్జి. బాలయ్య, యం.కామేష్, పొట్నూరు అచ్యుతరావు, పొట్నూరు షణ్ముఖరావు, బమ్మిడి సుధాకర్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రైలు కింద పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి



**ఇచ్ఛాపురం, ఏప్రిల్ 26(వార్త):** సుర్ల రోడ్డు -ఇచ్ఛాపురం రైల్వేస్టేషన్ల మధ్య గుర్తుతెలియని రైలు బండి ప్రమాదం లో గుర్తు తెలియని 55-60 సంవత్సరాలు వయస్సు కలిగిన మగ మృతదేహం లభించింది. మృతుడు పసుపు రంగు లాల్చి, నీలం రంగు పువ్వులు కలిగిన లుంగీ ధరించి ఉన్నాడు. మృతుడు చామన ఛాయ రంగు, తెలుపు గడ్డము కలిగి ఉన్నాడు. మృతుని గురించి ఎటువంటి వివరాలు తెలిసిన యెడల పలాస జి ఆర్ పి ఎస్ హెడ్ కానిస్టేబుల్ డి హరినాథ్ మొబైల్‌కు 8985021143 సంప్రదించాలని కోరారు.

## కాలువల డీసిల్టేషన్ పనుల ప్రారంభం



**పలాస, ఏప్రిల్ 26(వార్త):** పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘంలో చాలా కాలంగా కాలువలలో పేరుకుపోయిన సిల్టును రిమూవ్ చేయించడానికి పలాస శాసనసభ్యురాలు గౌతు శిరీష విడుదల చేసిన ప్రత్యేక నిధుల పనులలో భాగంగానే ప్రస్తుతము చేపడుతున్న స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ ( డీజిల్ స్టేషన్ ఆఫ్ డ్రైన్స్) లో భాగంగా జంట పట్టణాలలో కాశీబుగ్గ ఏరియాలో గున్నేశ్వర నగర్, పూజారి వీధి, తిలక్ నగర్ బ్యాక్ సైడ్, మరియు పలాస ఏరియాలో జీజ్ కాలేజ్ రోడ్డు, అన్నపూర్ణ ఆశ్రమం వీధి, సీతారామ నగర్ ప్రాంతాలలో గల కాలువలలో డీసిల్టేషన్ పనులను ప్రారంభించి పూర్తి చేయడం జరిగింది. ఈ పనులను క్షేత్రస్థాయిలో కమిషనర్ నడిపేన రామారావు పరిశీలించారు.

## సీఎం సభలో రత్తకన్న నాయకులు




**ఇచ్ఛాపురం, ఏప్రిల్ 26(వార్త):** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎచ్చెర్లలో జరిగిన మత్స్యకారుల సేవలో కార్యక్రమంలో భాగంగా బుడగట్ల పాలెంనకు విచ్చేసారు. కార్యక్రమంలో ఇచ్ఛాపురం మున్సిపాలిటీ రత్తకన్న 20 వ వార్డు కి చెందిన తెలుగుదేశం సీనియర్ నాయకుడు సుభాష్ రౌలో ఆధ్వర్యంలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు 20 వేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందించారని, ఇది కూటమి ప్రభుత్వం ఘనత అన్నారు.

## యోగి కుటుంబానికి ఎమ్మెల్సీ పరామర్శ

**ఇచ్ఛాపురం, ఏప్రిల్ 26(వార్త):** ఇచ్ఛాపురంలోని గొల్ల వీధికి చెందిన వైస్సార్సీపీ కార్యకర్త కొరికాన యోగి తల్లి చాకలమ్మ ఇటీవలి అనారోగ్యంతో మృతి చెందారు. ఆ కుటుంబాన్ని ఎమ్మెల్సీ నర్తు రామారావు పరామర్శించారు. రమణ, తిరుపతిను ఓదార్చారు. కార్యక్రమంలో కౌన్సిలర్ బచ్చు జగన్, జోగల దిలీప్ పాల్గొన్నారు.



# మెళియాపుట్టిలో ఐటీడీఏ ఏర్పాటు చేయాలి

**-తూర్పు కాపు కార్పొరేషన్ మాజీ చైర్మన్ మామిడి శ్రీకాంత్**



**మెళియాపుట్టి, ఏప్రిల్ 26(వార్త):** అత్యధిక గిరిజన జనాభా కలిగిన మెళియాపుట్టి కేంద్రంగా తక్షణం ఐటీడీఏ ఏర్పాటు చేయాలని రాష్ట్ర తూర్పుకాపు కార్పొరేషన్ మాజీ చైర్మన్ మామిడి శ్రీకాంత్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన మెళియాపుట్టిలోని కమల కళ్యాణ మండపంలో శనివారం విలేకరులతో మాట్లాడారు. జిల్లాల పునర్విభజన అనంతరం అప్పుడు ఉమ్మడిగా ఉన్న సీతంపేట ఐటిడిఏ మరో జిల్లాలో కలపబడిన అనంతరం ప్రస్తుత శ్రీకాకుళం జిల్లాలో అత్యధిక గిరిజన జనాభా ఉన్నప్పటికీ ఐటీడీఏ లేని కారణంగా గిరిజనులు ఇబ్బందులకు గురవుతున్న పరిస్థితులు ఎక్కువగా ఎదుర్కొంటున్నారని, అలాగే జిల్లాలో ఐటీడీఏ లేని కారణంగా మారుమూల గిరిజన గ్రామాలలో మౌలిక సదుపాయాలు లేక అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంటున్నాయన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇదివరకు రాష్ట్రంలో వెనుకబడిన గిరిజన ప్రాంతాలభివృద్ధికి కృషి చేసినట్లే, శ్రీకాకుళం జిల్లాలో వెనుకబాటుతో ఉండి అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న గిరిజన ప్రాంతాల అభివృద్ధికి దృష్టిసారించలాన్నారు. ప్రస్తుత శ్రీకాకుళం జిల్లాలో అత్యధిక గిరిజన జనాభా కలిగిన మెళియాపుట్టి మండలంలో మెళియాపుట్టి మండల కేంద్రముగా ఐటీడీఏ ఏర్పాటు చేసినట్లయితే భౌగోళికంగా అత్యధికంగా ఇచ్ఛాపురం నుండి ఎచ్చెర్లతో పాటు పాతపట్నం నియోజకవర్గం అన్ని మండలాల ప్రజలకు కేంద్ర బిందువుగా ఉంటుందని తెలియజేస్తూనే ఐటిడిఏ ఏర్పాటు చేసినట్లయితే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించి నిధులు రావడం వల్ల వెనుకబడిన ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. అలాగే కూటమి ప్రభుత్వం ఏర్పడి నెలలు కావస్తున్నప్పటికీ ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు నెరవేర్చడంలో ఆలసత్వం చేస్తుండటం పట్ల ప్రజల నిస్పహాహిత వ్యక్తం చేస్తూనే ఇచ్చిన హామీలు ఎప్పటికీ అమలు చేస్తారని ఎదురుచూస్తున్నారని తెలియజేస్తూనే, ఇప్పటికైనా ఇచ్చిన హామీలు నెరవేర్చాలన్నారు. ఈ సమావేశంలో మామిడి శ్రీకాంత్ తో పాటు వైఎస్సార్సీపీ పార్టీకి చెందిన, వైయస్సార్సిపి పార్టీ నాయకులు పాడి అప్పారావు, లింగాల సంజీవరావు మాస్టారు, జనపరెడ్డి కన్నబాబు, డాక్టర్ గణపతి ప్రధాన్, పెద్దింటి చంద్రరావు, ఉర్లన ఋషి, నక్క వెంకట్రావు, మాడుగుల మణికంఠ, సలాన సత్యం, పరపటి యోగి, నక్కల కిరణ్ కుమార్ రెడ్డి, చిన్న, ఉల్లాస రవి యువకులు తదితరులున్నారు.

# వైసీపీ నాయకులు కుట్ర పన్నారు

**-లేనిది ఉన్నట్టు చూపే యత్నం**
**-వక్రభాష్యం చెప్పిన విలేకరి**
**-టీడీపీ నేతలను టార్గెట్ చేసేందుకు నన్ను వాడుకున్నారు**
**-వీడియో ప్రకటన విడుదల చేసిన కార్ డ్రైవర్**

**పలాస, ఏప్రిల్ 26(వార్త):** లేనిది ఉన్నట్లు చూపించి అధికార పక్షంపై బురద చల్లేందుకు వైసీపీ నాయకులు కొంతమంది విలేకర్లను అడ్డం పెట్టుకుని కుట్రలు చేస్తున్నారని పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీలోని ఓ కార్ డ్రైవర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు శనివారం ఆయన ఓ వీడియో ప్రకటన విడుదల చేశారు. ఇటీవల ఓ వైన్ షాప్ వద్ద రద్దీగ ఉన్న నేపథ్యంలో ఒఛానల్ కు చెందిన విలేకరి తన అభిప్రాయం అడిగారని, నేను చెప్పింది కాకుండా తనకు నచ్చినట్టుగా అల్లుడి టాక్స్ అని ఓ కథనాన్ని విలువరించారని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ రాజకీయ ప్రయోజనాలను కాపాడేందుకు ఇటువంటి వారు సామాన్య ప్రజలను ఇరుకునపెడుతున్నారని మండిపడ్డారు. ఈ విషయం తెలుసుకున్న వెంటనే తాను వీడియో ప్రకటన ఇస్తున్నట్లు స్పష్టం చేశారు. తాను బీర్లు కొనుగోలు చేసేందుకు అక్కడికి వెళ్లగా, తనకంటే ముందు చాలామంది ఉన్నారని, రద్దీగా ఉందని, ఆ సమయంలో పది రూపాయలు అదనంగా తీసుకుంటున్నారని చెప్పించారని స్పష్టం చేశారు.



## శ్రీకాకుళం కాంప్లెక్స్‌లో విషాదం.. బస్సులో గుండెపోటుతో మహిళ మృతి



**శ్రీకాకుళం, ఏప్రిల్ 26(వార్త):** అప్పటివరకు ఆరోగ్యంగా ఉన్నవారు సైతం అకస్మాత్తుగా గుండెపోటుతో చనిపోతున్న ఘటనలు పెరుగుతున్నాయి ఇలాంటి విషాద ఘటన తాజాగా శ్రీకాకుళం ఆర్టీసీ కాంప్లెక్స్ లో చోటు చేసుకుంది. మందస మండలం కుంటికోటకు చెందిన గుజ్జు తారమ్మ వైద్య పరీక్షల నిమిత్తం విశాఖపట్నం వెళ్లేందుకు పలాస బస్సులో స్వస్థలం నుంచి తన కుమారుడితో పాటు బయలుదేరింది. ఉదయం 9 గంటల సమయంలో బస్సు ఆర్టీసీ కాంప్లెక్స్‌లోకి చేరగా గుండెపోటు రావడంతో అక్కడికక్కడే కుప్పకూలి ప్రాణాలు కోల్పోయింది. బాధితురాలు తన కుమారుడితో కిరణ్ కుమార్ కలిసి బస్సులో ప్రయాణించుచుండగా ప్రమాదం చోటు చేసుకుంది. తల్లి మృతితో కుమా రుడు తీవ్ర మానసిక ఆందోళనకు గురయ్యాడు.

ఈ సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని విచారణ ప్రారంభించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ ఘటన ఆర్టీసీ కాంప్లెక్స్‌లో దిగ్భ్రాంతిని కలిగించింది.

# నిధుల మంజూరుకు కృషి చేస్తాం

**మెళియాపుట్టి, ఏప్రిల్ 26(వార్త):** మారుమూల గ్రామాలలో ఉన్న గిరిజనులు ఆర్థికంగా బలోపేతం కావడానికి ఏ రకమైన అవకాశాలు ప్రభుత్వం కల్పించాలనేది తమకు వాటిని తెలియజేస్తున్నట్లయితే ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి నిధులు మంజూరుకు తమ వంతు కృషి చేస్తామని కేంద్ర బృంద సభ్యులు కిరణ్ పీడి, భరత్ సింగ్ హామీ ఇచ్చారు. జాతీయ ఉపాధి హామీ పథకం నిధుల ద్వారా గ్రామాలలో చేపట్టిన పనులలో వాటి వల్ల ప్రజలకు ఎంత మేరకు ఉపయోగకరంగా ఉన్నది, వాటితో పాటు పనులలో నాణ్యత ప్రమాణాలు ఎంతమేరకు పాటించారు తదితర వాటిని తెలుసుకునేందుకు ఢిల్లీ నుంచి ప్రత్యేకంగా బృందం సభ్యులు కిరణ్ పీడి, భరత్ సింగ్ లు శనివారం నాడు పరిశీలించారు. మెళియాపుట్టి మండల పరిధిలో గల ఎంసిపి కొత్తూరు, అడ్డివాడ రహదార్లును పరిశీలించినంతరం అడ్డివాడ గ్రామంలో గిరిజనులుతో సమావేశం నిర్వహించారు. ఢిల్లీ బృందం సభ్యులతో జరిగిన సమావేశంలో గిరిజనులు మాట్లాడుతూ గిరిజనులు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా అదాయం వచ్చే మొక్కలు ఇవ్వాలని, త్రాగునీటి సమస్యలు ఉందని తెలవగా ఉపాధి నిధులు నుంచి బావులు తీసుకోవటానికి అనుమతులు ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. ఉపాధి హామీ పథకం ద్వారా జరిగిన రహదారి నిర్మాణం వల్ల కొంతమేరకు కొన్ని కష్టాలు తగ్గేయాని బృందం దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమావేశంలో కేంద్ర బృంద సభ్యులతో పాటు ఐటీడీఏ ఈఈ రమాదేవి, డిఈ సిమ్మన్న, ఎంపిడివో నరసింహ ప్రసాద్ పండా, ఏ ఈ శ్రీకాంత్, ఉపాధి హామీ ఎపిడిలు రాధ శైలజ, ఏపివో రవి, ఈసీ ఆదినారాయణ రెడ్డి, ఇతర శాఖధికారులు, సిబ్బంది, ప్రజలు తదితరులున్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## భామిని మండలంలో ఏనుగుల హల్‌చల్

**భామిని, ఏప్రిల్ 26(వార్త):** భామిని మండలాన్ని ఏనుగుల గుంపు వదలడం లేదు. గత నెల రోజులుగా పసుకుడి, సింగిడి, బిల్లుమడలో సంచరిస్తూ మొక్కజొన్న, వరి పంటలతో పాటు నీటి ఇంజన్లను ధ్వంసం చేశాయి. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఏ క్షణాన ఎక్కడుంటాయో తెలియక పొలాలకు వెళ్లేందుకు రైతులు భయపడుతున్నారు. ఎండకు తాళలేక ఏనుగులు పగలంతా జీడితోటల్లోనే ఉంటున్నాయని, సాయంత్రం చల్లబడితే బయట సంచరిస్తున్నాయని బీట్ ఆఫీసర్ దాలినాయుడు తెలిపారు.



## కూటమి నాయకుల ఫిర్యాదుపై డీఎల్‌పీవో విచారణ

**మెళియాపుట్టి, ఏప్రిల్ 26(వార్త):** కూటమి నాయ కుల ఫిర్యాదుపై డిఎల్పీవో గోపిబాల కొసమాల గ్రామంలో విచారణ చేపట్టారు. ఇటీవల కాలంలో పంచాయతీ అభివృద్ధిలో భాగంగా మౌలిక వసతుల కల్పన, మంచినీటి సౌకర్యాల, రహదారులు మర మ్మత్తులు తదితర అంశాలకు సంబంధించి స్థానిక సర్పంచ్ రవికుమార్ పై గ్రామానికి చెందిన కూటమి నాయకులు గ్రీవెన్స్ లో ఇచ్చిన ఫిర్యాదులకు సం బంధించి, పై అధికారుల ఆదేశాలు మేరకు శనివారం డీల్పీవో గోపిబాల కూటమి నాయకుల ఆధ్వర్యంలో విచారణ చేపట్టారు. ఈ క్రమంలో ఆయన నివేదికను ఉన్నతాధికారులకు నివేదించినట్లు తెలిపారు. అలాగే గ్రామంలో ప్రజా సమస్యల పరిష్కారానికై దృష్టి సారించాలని సర్పంచ్, కార్యద ర్శులకు సూచించారు. అనంతరం మండలంలో గల మెలియాపుట్టి, పరశురాంపురం



## పహల్గాం మృతులకు నివాళులు




**ఇచ్ఛాపురం, ఏప్రిల్ 26(వార్త):**పహల్గాం ఉగ్రదాడిలో మరణించిన వారి ఆత్మ శాంతి కోసం జెసిఐ క్లబ్ ఆధ్వర్యంలో రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనం తరం, జెసిఐ ఇచ్ఛాపురం ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ బస్టాండ్ నుంచి మార్కెట్ జంక్షన్ వరకు ర్యాలీ కొనసాగింది. కార్యక్రమంలో జెసిఐ సభ్యులు తంగుడు షణ్ముఖ్, స్వరూప్, ఉదయ్, గౌరిజీ, శ్యామ్, వెచ రాము, వెచ సంతోష్, శ్రవణ్, పవన్, నవీన్, దిల్లేశ, అలయన్స్ క్లబ్ సభ్యులు, స్థానిక యువత, వ్యాపారవేత్తలు పాల్గొన్నారు. మాజీ ఆర్మీ కెప్టెన్ దక్కత సుమన్ రెడ్డి ఆధ్వర్యంలో వాకర్స్ సభ్యులు, అలయెన్స్ క్లబ్ సభ్యులు, క్రీడాకారులు నివాళులర్పించారు.

## ఆస్తి పన్ను వసూలులో అలసత్వం వహిస్తే చర్యలు

### - పలాస మున్సిపల్ కమిషనర్ రామారావు హెచ్చరిక

**పలాస, ఏప్రిల్ 26(వార్త):** ఆస్తి పన్ను వసులులో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని పలాస మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు హెచ్చరించారు. పలాస-కాశీబుగ్గ పుర పాలక సంఘం కార్యాలయంలో శనివారం అన్ని సచివాలయంల అందరు అడ్మిన్ కార్యదర్శులతోనూ మున్సిపల్ కమిషనర్ సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం జరుగుతున్న వివిధ రకాలైన సర్వేలు, ఆస్తిపన్ను వసూలుపై సమీక్ష చేశారు. ఆస్తి పన్ను వసూలు ఇందులో ప్రతి సచివాలయం నుండి ఎంత ఆస్తి పన్ను వసూలు చేసింది, ఇంకా ఎంత డిమాండ్ మిగిలి ఉన్నది కూడా సమీక్ష చేశారు. ఈ సమావేశంలో రెవెన్యూ అధికారి ప్రభాకర్ రావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రామారావు, సచివాలయం అడ్మిన్ లావణ్య కుమార్, కార్యదర్శులు వెంకటేశ్వరరావు, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.






Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546